

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -157 పేజీలు - 8 వెల ₹03/- ఆదివారం 13 సెప్టెంబర్ 2026

సహకారమే బ్రిక్స్ చోదకశక్తి



ప్రధాని మోదీ : 'దిల్లీ డిక్లరేషన్' కు బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం

డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ

పహల్గామ్ దాడిని ఖండిస్తూ బ్రిక్స్ ప్రకటన

ప్రధాని నరేంద్ర మోదీ దౌత్య విజయం

భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు

ఘనంగా ప్రారంభమైన బ్రిక్స్ సమావేశాలు

పుతిన్, జిన్‌పింగ్ లకు మోదీ ఘన స్వాగతం



న్యూఢిల్లీ సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
భారత రాజధాని న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక భారత్ మండపం వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. సమావేశంలో న్యూ దిల్లీ డిక్లరేషన్ 2026 కు బ్రిక్స్ కూటమిలోని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. బ్రిక్స్ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన భారత్ కు ఇది అతిపెద్ద దౌత్య విజయం అని చెప్పొచ్చు. భారత్ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు కూటమిలోని ఏ దేశం కూడా అభ్యంతరం చెప్పకపోవడం విశేషం. ఇది ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. భౌగోళిక రాజకీయ అంశాలపై సభ్య దేశాల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఏకాభిప్రాయం లభించడం భారత్ కు అతిపెద్ద దౌత్య విజయంగా నిలుస్తుందని అన్నారు. అంతర్జాతీయ విధానాలు, ఆర్థిక సహకారం, శాంతిభద్రతలపై సభ్య దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ నిర్ణయం చాటిచెబుతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. **మిగతాది 2లో...**

సాగునీటి ప్రాజెక్టులపై చిత్తశుద్ధి అమోఘం

చంద్రబాబు చొరవను కొనియాడిన కేంద్ర మంత్రి నడ్డా



అమరావతి క్వాంటం బయో వ్యాలీకి కేంద్రం పూర్తి సహకారం

ఏపీ 'సంజీవని' కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో పరిశీలిస్తామన్న నడ్డా

సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సురక్షితంగా ఉందని ప్రశంస

'వంటిల్లే ఫార్మసీ-ఆహారమే ఔషధం' అనే నినాదాన్ని సమర్థించిన కేంద్ర మంత్రి

అమరావతి సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
రాష్ట్ర సమగ్రాభివృద్ధికి జీవనాధారమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్న చిత్తశుద్ధి, పట్టుదల ప్రశంసనీయమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా కొనియాడారు. కేవలం ఆరోగ్య రంగంపైనే కాకుండా, రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన జలవనరులపైనా ముఖ్యమంత్రికి ఉన్న పట్టు అద్భుతమని ఆయన అన్నారు. శనివారం విజయవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, **మిగతాది 2లో...**

బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ

సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు

కొండా సురేఖ తొలగింపుపై తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు

100 రోజుల హామీల అమలుపైనా చురకలు అంటించిన బీఆర్ఎస్

అసెంబ్లీ నుంచి సస్పెన్షన్‌కు నిరసనగా ఈ కార్యక్రమం



మరో వారం రోజులు వర్షాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
తెలంగాణలో వర్షాల ఉద్ధృతి ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీ చేసింది. **2లో...**



వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

గణేశ్ ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి

మండపాల నిర్వహకులు పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. **మిగతాది 2లో...**



రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించొద్దు

: జగన్ కు నారా లోకేశ్ హితవు

డీఎస్సీ స్పోర్ట్స్ కోటాపై జగన్ ఆరోపణలకు మంత్రి లోకేశ్ కౌంటర్

బాక్సర్ పెద్ద అప్పలరాజు నేషనల్ ఛాంపియన్ అని వెల్లడి

ఆధారంగా సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసిన లోకేశ్



అమరావతి సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గట్టిగా బదులిచ్చారు. రాజకీయ విమర్శల కోసం రాష్ట్రం గర్వించదగ్గ క్రీడాకారుడినిని**మిగతాది 2లో...**

థాంక్యూ కేరళం

అదొక దైవిక అనుభూతి..: పవన్ కల్యాణ్ ప్రకటన

గత కొన్ని వారాలుగా కేరళలో ఆయుర్వేద చికిత్స తీసుకున్న పవన్ కల్యాణ్

చికిత్స అనంతరం కేరళ ప్రజలకు, ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు



అమరావతి సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ గత కొన్ని వారాలుగా కేరళలో ఆయుర్వేద చికిత్స తీసుకున్న సంగతి తెలిసిందే. తన పర్యటన ముగిసిన నేపథ్యంలో, కేరళలో తనకు లభించిన అనుభవాలు, ఆదరణపై ఆయన శనివారం ఓ సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. కేరళ ప్రజల ఆప్యాయత, ఆతిథ్యానికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, తన పర్యటన ఎంతో ప్రశాంతంగా, మధుర జ్ఞాపకాలతో సాగిందని పేర్కొన్నారు.
మిగతాది 2లో...

డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో అభివృద్ధి పరుగులు

భవిష్యత్ టెక్నాలజీ హబ్ గా అమరావతి

ఆరోగ్యకర సమాజ నిర్మాణమే ధ్యేయం

జనవరి 1 నుంచి హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్

49 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాకులు, పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు

విజయవాడ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన



అమరావతి సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
వైద్యారోగ్య రంగంలో ఆధునిక సాంకేతికతను విస్తృతంగా వినియోగించడం ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో జనవరి 1వ తేదీ నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేస్తున్నామని, ఇది వైద్య రంగంలో ఒక గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని ప్రకటించారు **మిగతాది 2లో...**

బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నాం

బీసీ రక్షణ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న సవిత

బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు చంద్రబాబుతోనే సాధ్యమని వ్యాఖ్య

జగన్ ప్రభుత్వం బీసీలకు ద్రోహం చేసిందని విమర్శ



అమరావతి సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
బీసీల ఆత్మగౌరవ జీవనమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి సవిత స్పష్టం చేశారు. విజయవాడ సమీపంలోన ఉన్న గొల్లపూడి బీసీ భవన్‌లో నిర్వహించిన 'బీసీ రక్షణ చట్టం' అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. **మిగతాది 2లో...**

సహకారమే బ్రిక్స్ చోదకశక్తి

(మొదటి పేజీ తరువాయి)

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలను ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదని మోదీ స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ ఏకాభిప్రాయంతో ముందుకు సాగాలని సూచించారు. మనం ఎవరికీ వ్యతిరేకం కాదు, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లేందుకే ప్రయత్నిస్తామని ప్రధాని తన ప్రసంగంలో నొక్కిచెప్పారు. అధికారాలు, విశేషాధికారాలు ఉన్న అగ్ర దేశాల వ్యవస్థను రాబోయే 20 ఏళ్లలో ఒక భాగస్వామ్య వేదికగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిక్స్ సభ్య దేశాల కోసం ఒక సురక్షితమైన డిజిటల్ రిపోజిటరీ (డేటాబేస్) సృష్టించగలమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సంస్కరణల దిశానిర్దేశం చేయడంలో బ్రిక్స్ కీలక పాత్ర పోషించాలన్నారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలను, అంగీకరించిన అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి 'బ్రిక్స్ కంటిన్యూటీ, ఇంప్లిమెంటేషన్ మెకానిజం' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కష్టకాలంలో ఉన్న గ్లోబల్ సౌత్ దేశాలకు ఈ కూటమి ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన కోరారు. ఇక రెండు రోజుల పాటు జరిగే ఈ 18వ బ్రిక్స్ సమావేశంలో భారత్, రష్యా, చైనా, బ్రెజిల్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా సహా మొత్తం 21 దేశాలు పాల్గొన్నాయి. అయితే విబేధాలు పక్కన పెట్టి మరీ ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా దేశాలు న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఆమోదం తెలపడం కీలకంగా మారింది. న్యూ దిల్లీ డిక్లరేషన్ లోని కీలక విషయాలు చూస్తే.. ప్రపంచ వాణిజ్య సంస్థల నిబంధనలకు విరుద్ధంగా, వాణిజ్యాన్ని దెబ్బతీసే విధంగా ఏకపక్ష సుంకాలు పెరగడంపై బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి ఏకపక్ష చర్యలను బ్రిక్స్ దేశాలు ఖండించాయి. అలాగే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుద్ధాలు, ఘర్షణలను శాంతి యుతంగా, దౌత్య పరంగా మాత్రమే పరిష్కరించుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామని బ్రిక్స్ కూటమి స్పష్టం చేసింది. అలాగే ప్రపంచంలో నెలకున్న



సమస్యలపై వివిధ దేశాలు చూసే దృక్కోణాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపాయి. దాంతోపాటు అంతర్జాతీయ సమస్యలపై శాంతి యుత చర్చలు, భాగస్వామ్యాన్ని నొక్కి చెప్పాయి. అలాగే గతేడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది క్రిమినల్ చర్య అని ఎప్పటికీ క్షమించరానిదాని తెలిపాయి. ఈ ఘోర ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. మరెందరో గాయపడినట్లు వివరించాయి. ఇలాంటి ఉగ్రవాద చర్యలను అసలు ఉపేక్షించేది లేదని బ్రిక్స్ కూటమి దేశాలు స్పష్టం చేశాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఎదుర్కొనేందుకు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించాయి. వీటితోపాటు మారుతున్న, వర్తమాన ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తక్షణ సంస్కరణలు చేపట్టాలని బ్రిక్స్ దేశాలు డిమాండ్ చేశాయి. భారత్ నేతృత్వంలో ఈ బ్రిక్స్ సదస్సు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తీర్మానించాయి. ఐరాస భద్రతా మండలిలో నిర్మాణాత్మక మార్పులు, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలకు భద్రతా మండలిలో మెరుగైన ప్రాతినిధ్యం దక్కాలని దిల్లీ డిక్లరేషన్ ఆకాంక్షించింది. ముఖ్యంగా భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ దేశాలకు మరింత పెద్ద పాత్ర దక్కాలన్న డిమాండ్‌కు శాశ్వత సభ్య దేశాలైన చైనా, రష్యాలు తమ మద్దతును పునరుద్ఘాటించాయి. ఐఎంఎఫ్?, ప్రపంచ బ్యాంకుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం



దక్కాలని బ్రిక్స్ కూటమి డిమాండ్ చేసింది.వాణిజ్యపరంగా ఈ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీలలోనే ఎక్కువగా జరగాలని, సరిహద్దు చెల్లింపుల కోసం ఆచరణాత్మక పరిష్కారాలను సులభతరం చేయాలని డిక్లరేషన్ పేర్కొంది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాలు, బలవంతపు చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ ప్రదర్శించాలని పిలుపునిచ్చింది. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ డిక్లరేషన్ తీవ్రంగా ఖండించింది. సరిహద్దు ఉగ్రవాదం, ఉగ్ర నిధులు అరికట్టాలని, ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ వైఖరి వీడాలని స్పష్టం చేసింది. అలాగే అణు కేంద్రాలపై జరుగుతున్న దాడులను, పెరుగుతున్న అణ్వస్త్ర ప్రమాదాలను ఖండించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తూ, గ్లోబల్ మిలిటరీ ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం పట్ల విచారం వ్యక్తం చేసింది. అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాలకు శిలాజ ఇంధనాలు ఇంకా అవసరమేనని స్పష్టం చేస్తూనే, పర్యావరణ అనుకూల ఇంధనాల వైపు మారాలని డిక్లరేషన్ సూచించింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటుకు బ్రిక్స్ దేశాలు తీర్మానించాయి. ఆర్థిక, సామాజిక వృద్ధిలో నిర్ణయాధికారులుగా మహిళల పాత్ర అత్యంత కీలకమని న్యూదిల్లీ డిక్లరేషన్ గుర్తించింది.

సాగునీటి ప్రాజెక్టులపై చిత్తశుద్ధి అమోఘం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ, హంద్రీ-నీవా వంటి కీలక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో చంద్రబాబు చొరవ రాష్ట్ర ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. సాగునీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారానే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఈ దిశగా చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పర్యటనకు వచ్చినప్పటికీ, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించడం గమనార్హం.రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయ తలపెట్టిన క్వాంటం బయో వ్యాలీకి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనను జేపీ నడ్డా స్వాగతించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుపై మరింత లోతుగా చర్చించేందుకు, అవసరమైన సూచనలు చేసేందుకు త్వరలోనే కేంద్రం నుంచి ఒక సాంకేతిక బృందాన్ని అమరావతికి పంపుతామని వెల్లడించారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటుపై ముఖ్యమంత్రి చేసిన సూచనలు, ఆయన విజన్ అద్భుతంగా ఉన్నాయని, వాటిని తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'సంజీవని' కార్యక్రమంపై నడ్డా ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ఈ కార్యక్రమం ఒక గొప్ప ముందడుగని అభివర్ణించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి, నివారించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని, ఈ లక్ష్యంతో పనిచేస్తున్న సంజీవని కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సురక్షితమైన చేతుల్లో ఉందని జేపీ నడ్డా అన్నారు. చంద్రబాబు ఒక దార్శనికుడని, నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలోనే కాకుండా, విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలోనూ చంద్రబాబు పోషిస్తున్న పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన "వంటిల్లే ఫార్మసీ-ఆహారమే ఔషధం" అనే మాటను నడ్డా తన ప్రసంగంలో పలుమార్లు ప్రస్తావించారు. ఆ మాటలు నూటికి నూరు శాతం నిజమని, ఆరోగ్యానికి అదే మూల సూత్రమని వ్యాఖ్యానించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారానే వ్యాధులను దూరం చేయగలమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాయని ఆయన స్పష్టం చేశారు.

డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో అభివృద్ధి పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం బయో వ్యాలీని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి, తగిన సహకారం అందించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో వైద్యారోగ్య రంగం కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు. శనివారం విజయవాడలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్యారోగ్య శాఖకు చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీని వారు సందర్శించి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో జరిగిన సభలో రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అదనంగా 500 క్రిటికల్ కేర్ బెడ్లు అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటు అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్, కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు కూడా ప్రజలకు చేరువ కానున్నాయి.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఏర్పడిన డబుల్ ఇంజన్ ప్రభుత్వం వల్లే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు. గత 12 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ వైద్య



రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని కొనియాడారు. దేశంలో మెడికల్ సీట్లను 51 వేల నుంచి రెట్టింపు చేశారని, కోవిడ్ సమయంలో ప్రపంచానికే వ్యాక్సిన్ అందించి భారత్ సత్తా చాటారని గుర్తుచేశారు. మంగళగిరి ఎయిమ్స్‌ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు తక్కువ ధరకే మందులు అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఫార్మా రంగం దేశానికే తలమానికంగా ఉందని, మెడ్‌టెక్ పార్కు ద్వారా వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని వివరించారు.ఆహారపు అలవాట్లను మార్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సీఎం సూచించారు. "వంటశాలనే ఫార్మసీగా, ఆహారాన్నే ఔషధంగా" భావించాలని పిలుపునిచ్చారు. యోగా, ప్రాణాయామం వంటి సంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. వైద్యారోగ్య రంగానికి నిధులు కేటాయిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలుపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. 'హెల్తీ-వెల్తీ-హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నిర్మాణమే తమ ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటించారు.అమరావతిని భవిష్యత్ సాంకేతికతకు చిరునామాగా తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు వివరించారు. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్‌ను అమరావతిలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అమరావతి గురించి లద్దాఖ్‌లో కూడా చర్చించుకునే పరిస్థితి వచ్చిందని, భవిష్యత్తులో ప్రపంచమంతా అమరావతి వైపు చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమ, సోము వీర్రాజు సహా పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం ప్రసంగం సందర్భంగా ప్రధాని మోదీ, అమరావతి, సంజీవని ప్రాజెక్టుల గురించి ప్రస్తావించినప్పుడు సభికులు, వైద్య విద్యార్థులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగిశాక సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి నడ్డాతో కలిసి వేదికపై నుంచే సెల్ఫీ తీసుకుని సభికులను ఉత్సాహపరిచారు.

థాంక్యూ కేరళం

(మొదటి పేజీ తరువాయి)

గత కొన్ని వారాలుగా తాను తన చికిత్స కోసం కేరళలో ఉన్నానని పవన్ తెలిపారు. "కేరళ ప్రజలకు పేరుగాంచిన ఆప్యాయత, కరుణ, ఆతిథ్యాన్ని స్వయంగా అనుభవించే అవకాశం నాకు లభించింది. నా చికిత్స సమయంలో ఇక్కడ గడిపిన కాలం నాకు మానసిక స్వస్థతను, శాంతిని, ఎన్నో మధుర జ్ఞాపకాలను అందించింది" అని ఆయన పేర్కొన్నారు. తన చికిత్స విజయవంతం చేయడంలో అంకితభావంతో కూడిన సంరక్షణ, వృత్తి నైపుణ్యం, వ్యక్తిగత శ్రద్ధ కనబరిచిన డాక్టర్ సీతారాం ఆయుర్వేదిక్ రిట్రీట్‌లోని వైద్యులు, యాజమాన్యం, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమయంలో తనకు అందిన సంరక్షణ, మద్దతుకు తాను ఎంతో రుణపడి ఉంటానని చెప్పారు.ఈ పర్యటనలో భాగంగా పలు పవిత్ర దేవాలయాలను సందర్శించే భాగ్యం కూడా తనకు కలిగిందని పవన్ కల్యాణ్ వివరించారు. "త్రిప్రయార్ శ్రీ రామస్వామి, గురువాయూర్ శ్రీ కృష్ణ, మమ్మియూర్ శ్రీ మహాదేవ, చెట్టికులంగర శ్రీ భగవతి అమ్మ ఆలయాలను సందర్శించాను. శతాబ్దాల నాటి సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వారసత్వంతో ముడిపడి ఉన్న ఈ ప్రాచీన ఆలయాలు నాకు గాఢమైన భక్తిని, శాంతిని, ఆత్మపరిశీలనకు అవకాశాన్ని అందించాయి. వాటి కాలాతీతమైన ఆచారాలు, పవిత్ర వాతావరణాన్ని అనుభవించడం నిజంగా దైవికమైనది, సంతృప్తినిచ్చింది. మన ప్రాచీన నాగరికతా వారసత్వానికి కేరళ ఆలయాలు సజీవ రూపాలుగా నిలుస్తాయి" అని ఆయన అభిప్రాయపడ్డారు.తన పర్యటన సాఫీగా సాగేందుకు సహకరించిన కేరళ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి వి.డి. సతీశన్ కు పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, తన బస ఆసాంతం అవసరమైన ఏర్పాట్లు, సహకారం అందించిన డీజీపీ, కేరళ పోలీసులకు, త్రిస్సూర్, అలప్పుజ, కొచ్చి జిల్లాల పోలీసు బృందాలకు, సంబంధిత జిల్లా యంత్రాంగానికి, స్టేట్ ప్రొటోకాల్ విభాగానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. వారి వృత్తి నైపుణ్యాన్ని, భద్రతా ఏర్పాట్లను ఆయన ప్రశంసించారు."అన్నింటికంటే ముఖ్యంగా, కేరళ ప్రజల ఆప్యాయత, సద్భావన, అద్భుతమైన ఆతిథ్యానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. వారి వాత్సల్యం, ఇక్కడి ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభవాలు నా పర్యటనను ఎంతో ప్రత్యేకంగా మార్చాయి. కేరళ ప్రజల పట్ల ప్రగాఢమైన కృతజ్ఞత, అపారమైన గౌరవం, మధుర జ్ఞాపకాలతో ఇక్కడి నుంచి బయలుదేరుతున్నాను. థ్యాంక్యూ కేరళం" అని పవన్ తన ప్రకటనలో ముగించారు.

బీఆర్ఎస్‌మాక్ అసెంబ్లీ

సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు

కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీ విమర్శనాస్త్రాలు సంధించింది. తమ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు.ఈ మాక్ అసెంబ్లీలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు స్పీకర్‌గా వ్యవహరించగా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్రను పోషించి రేవంత్ రెడ్డిని అనుకరిస్తూ మాట్లాడారు. ఇటీవల మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, "కొండా సురేఖ కుమార్తె నా గురించి మాట్లాడినందుకే ఢిల్లీకి వెళ్లి, మూడు రోజులు ఉండి, ఆమెను (సురేఖను) అణచివేసి వచ్చాను. బీసీ బిడ్డనైన నేను సీఎం అయ్యాక, ఆమెను కేబినెట్ నుంచి తీసేయక ఏం చేయగలను?" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.





కాంగ్రెస్ ప్రకటించిన 100 రోజుల హామీలపైనా తలసాని చురకలంటించారు. "100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం కానీ, ఏ 100 రోజుల్లో అని చెప్పామా? ఢిల్లీలో మాకూ కొన్ని ఇబ్బందులు ఉంటాయి కదా" అంటూ ఎద్దేవా చేశారు.తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల ప్రవర్తన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్యంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై చర్చకు పట్టుబట్టినందుకు గాను, సెప్టెంబర్ 9న కేటీఆర్ తో సహా 22 మంది ఎమ్మెల్యేలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్‌కు నిరసనగానే బీఆర్ఎస్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కేటీఆర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న ఈ వేదికపై, ప్రభుత్వం చర్చకు అనుమతించని ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.

వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు.

"హైదరాబాద్ ప్రశాంతంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

మరో వారం రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వీటితో పాటు నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలోనూ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. వర్షాల నేపథ్యంలో ఉష్ణోగ్రతలు తగ్గడం, గాలిలో తేమ శాతం పెరగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజారోగ్య శాఖ హెచ్చరించింది. ప్రధానంగా దోమలు, కలుషిత నీరు, గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. దోమతెరలు వాడటం, నివాస పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడటం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడం వంటి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరింది. ఎవరికైనా ఫ్లూ లక్షణాలు కనిపిస్తే జాప్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని అధికారులు స్పష్టం చేశారు.

.

బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యపడుతుందని చెప్పారు.ఎన్నికల ప్రచారంలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో 'బీసీ రక్షణ చట్టం' తీసుకొస్తున్నామని మంత్రి వెల్లడించారు. బీసీలను కులం లేదా వృత్తుల పేరుతో దూషించినా, సంఘ బహిష్కరణకు గురిచేసినా కఠిన శిక్షలు పడేలా జిల్లాల్లో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసి, 2 నెలల్లోనే విచారణ పూర్తిచేసేలా పక్కా నిబంధనలు రూపొందించామని స్పష్టం చేశారు. ఈ చట్టం కోర్టులలో బలంగా నిలబడేలా 156 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకున్నామన్నారు.

గత జగన్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి ద్రోహం చేసిందని మంత్రి విమర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తుందని ప్రకటించారు. అంతేకాకుండా చేతివృత్తుల వారికి ఊతమిచ్చే 'ఆదరణ 3.0' పథకాన్ని కూడా త్వరలోనే అమల్లోకి తెస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అవమానించడం తగదని హితవు పలికారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. "పెద్ద అప్పలరాజు ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ బాక్సర్. ఆయన నేషనల్ ఛాంపియన్. ఆయన సెమీఫైనల్ వీడియోలు ఇప్పటికీ దూరదర్శన్‌లో ఉన్నాయి. రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించడం ఇప్పటికైనా ఆపండి జగన్ గారు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. తన వ్యాఖ్యలకు ఆధారంగా బాక్సర్ అప్పలరాజు ఆడుతున్న పాత వీడియోను కూడా ఆయన షేర్ చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ-2025 ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని జగన్ ఆరోపణలు చేస్తుండడం తెలిసిందే. నిన్న తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ అక్రమాలపై వెంటనే సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.క్రీడల కోటాలో జరిగిన అ

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభం

అత్యవసర రోగులకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 12)

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నూతన క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించారు. డయాగ్నొస్టిక్ బ్లాక్‌లోని 3, 4వ అంతస్తుల్లో ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పిఎం–అభిమ్ నిధులతో ఈ బ్లాక్‌ను ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలోని పలు కీలక ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్‌లను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు.



అనంతరం కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ క్వామర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు నూతన క్రిటికల్ కేర్ బ్లాక్‌లోని వివిధ వార్డులను ప్రారంభించి, అక్కడ అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు.

తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన రోగులకు ఈ బ్లాక్ ద్వారా మెరుగైన వైద్య సేవలు, ఆధునిక చికిత్సా సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

కార్యక్రమంలో కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారులు, ఏపీఎంఎస్ఐడిసి సిబ్బంది, వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ లో తొలి జర్నలిస్ట్ డాక్టర్ కె. ఆర్. వెంకటాద్రి రావు శతజయంతి వేడుకలు

ఆళ్లగడ్డలో మొట్టమొదటి జర్నలిస్టు డాక్టర్ కె.ఆర్ వెంకటాద్రి రావు శతజయంతి వేడుకల సందర్భంగా ప్రత్యేక వ్యాసం



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ తాలూకా చాగలమర్రి మండలంలోని నేలంపాడు గ్రామంలో 12-9-1926లో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు ఆయన ప్రాథమిక విద్య గ్రామంలో పూర్తిచేసి హైస్కూల్ విద్య అనంతరం ఆయుర్వేదంలో డాక్టర్ కోర్స్ పూర్తి చేశారు. అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలో మొదట డాక్టర్ గా వెంకటాద్రి రావు ప్రాక్టీస్ ప్రారంభించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ వచ్చారు. ఈయనకు సామాజిక సేవ అంటే చాలా ఇష్టం. అందుచేత ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో మొదటిసారి ఆళ్లగడ్డ శాసనసభ నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవి చూశారు. అయినా కూడా ధైర్యంతో సామాజిక కార్యకర్తగా ముందుకు అడుగు వేశారు. ఆళ్లగడ్డ పట్టణ శివారులో చింతకుంట గ్రామ సమీపంలో అనాధ బాలికల శరణాలయం ఏర్పాటు చేసి పేద బాలికలకు విద్యను అందించడానికి డాక్టర్ కె. ఆర్.వెంకటాద్రిరావు కృషి చేశారు. అదేవిధంగా ఆళ్లగడ్డ పట్టణంలో శిల్పకళల అభివృద్ధికి ప్రముఖ శిల్పి దురుగడ్డ బాల వీరాచారి తో కలిసి పత్రికల ద్వారా శిల్పాల గురించి రాసి రాష్ట్రంలో కాకుండా ప్రపంచవ్యాప్తంగా పేరు రావడానికి కృషి చేశారు. అలాగే ఆళ్లగడ్డ పట్టణంలో పాత కందుకూరు రోడ్లో కొత్తగా విశ్వరూప పారిశ్రామిక నగర్ ఏర్పాటుకు కృషి చేశారు ఆళ్లగడ్డ మండలంలోని భాచ్చాపురం మెట్ట వద్ద శ్రీ ధన్వంతరి దేవాలయం, శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం నిర్మాణంతోపాటు చదలదిన్నె మెట్ట వద్ద శిధిలావస్థలో ఉన్న అతి పురాతనమైన శివాలయం నిర్మాణంలో డాక్టర్ కె ఆర్ వెంకటాద్రి రావు పాలుపంచుకున్నారు. డాక్టర్ వెంకటాద్రి రావు ప్రముఖ దినపత్రికలైన ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ పత్రికల్లో విలేకరి గా పనిచేసి ఆళ్లగడ్డ ప్రాంతంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారు. ఆయన పెద్ద కుమారుడు డాక్టర్ కె. ఆర్. వి. వసంతరాయులు, కోడలు డాక్టర్ కే సీతామాలక్ష్మి తో బాచ్చాపురం మెట్ట వద్ద ప్రాక్టీస్ పెట్టించాలని దృఢ సంకల్పంతో అక్కడ క్లినిక్ ప్రారంభించారు.ఆళ్లగడ్డ ప్రాంతానికి డాక్టర్ గా పేదలకు ఉచిత సేవలతో పాటు సీనియర్ జర్నలిస్టుగా సామాజిక కార్యకర్తగా డాక్టర్ కె.ఆర్ వెంకటాద్రి రావు చేసిన సేవలు మరువలేనివని ఆళ్లగడ్డ తాలూకా సీనియర్ పాత్రికేయులు కే.పీ.వి. సుబ్బారావు, మారం రెడ్డిజనార్దన్ రెడ్డి, యలనాల నాగరాజు, కరణం శ్రీనివాసరావు, జయ ప్రసాద్, దివంగత ప్రముఖ శిల్పి దురుగడ్డ బాల వీరాచారి కుమారులు దురుగడ్డ రామకృష్ణమాచార్యులు, దురుగడ్డ రవీంద్రాచార్యులు డాక్టర్ కె.ఆర్. వెంకటాద్రి రావు సేవలను కొనియాడారు.

రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి -మైనర్ల డ్రైవింగ్, ఓవర్‌స్పీడ్, డ్రంకెన్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 12)

రహదారి ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు.వాహనదారులు రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వారు తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు ప్రజలతో సమావేశాలు నిర్వహించి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.మైనర్లు



వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోలీసులు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని, ఓవర్‌లోడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు.



రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని పోలీసులు ప్రజలకు వివరించారు.

తాళం వేసిన ఇల్లే టార్గెట్.. : నిందితుడు అరెస్ట్

గుత్తి సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)

తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని గుత్తి పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి సుమారు రూ. 12.50 లక్షల విలువైన 6 తులాల బంగారు ఆభరణాలు, రూ. 3,45,600 నగదును స్వాధీనం చేసుకున్నారు. గుత్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన నాలుగు కేసులకు సంబంధించి ఈ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

గుంతకల్లు పట్టణంలోని సత్యనారాయణపేట ఎదురుగా మున్సిపల్ కాలనీలో నివాసం ఉంటున్న



నల్లబోతుల వాసు (24) రాత్రి వేళల్లో తాళం వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు గుత్తి ఆర్ఎస్ రైల్వే క్వార్టర్స్‌లోని వాటర్ ట్యాంక్ వద్ద అతడిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 6 తులాల బంగారు ఆభరణాలు, రూ. 3,45,600 నగదును స్వాధీనం చేసుకున్నారు.

వాసుపై గతంలో అనంతపురం, గుంతకల్లు, కసాపురం పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఆరు కేసులు నమోదయ్యాయని, గతంలో జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

గుత్తి సీఐ ఎం. రామారావు, ఎస్ఐలు కే. సురేష్, డి. అమీర్‌ఖాన్ సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్టు చేశారు.

శ్రీశైల జగద్గురు పీఠాధిపతి రథయాత్ర వైభవంగా



గుంతకల్ సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)

గుంతకల్ పట్టణానికి విచ్చేసిన శ్రీశైల జగద్గురు పీఠాధిపతి రథయాత్ర శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుంతకల్లు బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పూర్ణకుంభ కలశాలతో స్వాగతం పలికారు. శ్రీ భక్త కనకదాసుకు పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బీరప్ప డొల్లుల వాయిద్యాలు, గోరవయ్యల నృత్యాలు, వీరభద్ర నృత్యాలతో రథయాత్ర ఉత్సాహంగా సాగింది. బాణాసంచా కాల్చుతూ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జగద్గురు పీఠాధిపతి రథయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించి విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు బసప్ప, లింగప్ప, గుంతకల్లు నియోజకవర్గ కురువ సంఘం అధ్యక్షుడు కే. సోమశేఖర్, లింగన్నగౌడ్, ఎంఆర్ఎఫ్ మల్లికార్జున, మందలప్ప, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ రామప్ప, నీలకంఠ, కడియాల శివ, ఎల్ఐసీ నారాయణ, లక్ష్మీబాబు, బండయ్య, మధు, అనిల్, తిమ్మప్ప, ఎంకే. సురేష్, మాసునూరు నగేష్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి



బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 12 ,(రిపబ్లిక్ న్యూస్):- అఖిలభారత సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండో వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. శనివారం సీతారాం ఏచూరి రెండో వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రం బండి ఆత్మకూరులో అ పార్టీ నాయకులు రత్నమయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి జేయన్ యు, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులుగా పనిచేసి సిపిఎం పార్టీ అఖిలభారత కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యుడుగా ఎనలేని సేవలు చేశారన్నారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తున్న మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి దేశంలోని లౌకిక పార్టీలను కలుపుకొని ఇండియా కూటమి ఏర్పాటు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రామచంద్రుడు, డేవిడ్, సుబ్బరాయుడు, నరసింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాములపాడులో ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి



పాములపాడు సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్:-మాజీ అఖిలభారత సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతిని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి డి.స్వామన్న, నాయకులు టి.వెంకటేశ్వరరావు, ఎస్.బాలయ్య, తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చెందిన వాడుగా ఉంటూ ఎస్ఎఫ్ఐ ఉద్యమాలలో చురుకుగా పాల్గొని రాజకీయాలలో వచ్చి అంచలంచలుగా ఎదుగుతూ ఆల్ ఇండియా సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శిగా రావడం జరిగిందన్నారు అంతే కాకుండా రాజ్యసభ సభ్యులుగా మూడు దఫాలుగా పనిచేయడం జరిగిందన్నారు. బహుభాషా కోవిదులుగా పేరు ప్రతిష్టలు సంపాదించుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. రాజ్యసభలో రైతులు కార్మికులు బడుగు బలహీన వర్గాల గురించి సమస్యలను లేవనెత్తడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాల యేసు, ఎం సి.నారాయణ, సోడా భాష, బేతి పుల్లయ్య, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.ం

రూ.3.92 కోట్లతో బీటీ రోడ్డుకు భూమిపూజ



గుంతకల్ సెప్టెంబర్ 12(రిపబ్లిక్ న్యూస్)గుంతకల్ మండలంలోని జి.కొట్టాల నుంచి ఖాజీపురం వరకు రూ.3.92 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శనివారం భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, గుంతకల్లు మండల ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి కార్యక్రమంలో పాల్గొన్నారు.జి.కొట్టాల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే జయరాంకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో భాగంగా జి.కొట్టాల నుంచి ఖాజీపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3.92 కోట్లు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేపట్టామని, భవిష్యత్తులోనూ మరిన్ని పనులు చేపట్టి పూర్తిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల, పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/67888

స్కూళ్ల చుట్టూ పోలీసుల నిఘా

నిషేధిత ఉత్పత్తులపై కొరడా -ఈగల్ టీం ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు

పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కేసులు



అనంతపురం క్రైమ్,సెప్టెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):

విద్యార్థులకు హానికరమైన పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాల విక్రయాలపై పోలీసులు నిఘా పెంచారు. నగరంలోని 2 టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విద్యాసంస్థలకు 500 మీటర్ల పరిధిలో ఈగల్ టీం, 2 టౌన్ పోలీసులు శనివారం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలల సమీపంలోని పాన్‌షాపులు, కిరాణా దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థలను తనిఖీ చేసి విద్యార్థులకు విక్రయించే అవకాశం ఉన్న గుట్కా, పాన్‌మసాలా, చైనీస్ ఖైనీ తదితర నిషేధిత పొగాకు ఉత్పత్తులపై ఆరా తీశారు. అలాగే గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నారా అనే కోణంలోనూ పరిశీలించారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లు గుర్తించిన దుకాణదారులపై సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం2003 కింద కేసులు నమోదు చేసి చలానాలు విధించారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిషేధిత పదార్థాల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించారు.విద్యాసంస్థల పరిసరాల్లో మాదకద్రవ్యాలు, పొగాకు ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో 2 టౌన్ సీఐ పిళ్లయ్య, ఎస్ఐ రామకృష్ణ, పోలీసు సిబ్బంది, ఈగల్ టీం ఎస్ఐ హనుమంతు, సిబ్బంది పాల్గొన్నారు.

దళిత జాతికి మచ్చ అగ్ర నాయకుల తొత్తు

హమారా ప్రసాద్ పై విరుచుకుపడ్డ పులెల రమేష్ బాబు.



రైల్వే కోడూరు సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్.

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల, ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి, మహాపురుషులలో ప్రాముఖులు, ప్రపంచ దేశాల చే కొనియాడబడుచు భారతరత్న పురస్కారం అందుకున్న మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్పై ,ఏమాత్రం అర్హత లేని ఒక ఉన్మాది ఆయనపై కల్పిత నాయకుడు అని బుదద జల్లుతూ, కల్పిత పుస్తకమును ఈ కల్మషుడు, రాయడం కడువిడ్డూరం, ఇంతమంది మేధావులు ఉన్న భారతదేశంలో అంబేద్కర్ గురించి వచ్చిన అవార్డులు, పుస్తకాలలో ఆయన చరిత్ర రాయడం, అవి పాఠ్యపుస్తకాలుగా వాడవడం మనం చూస్తున్నాం ఆయన యొక్క గొప్పతనాన్ని చూస్తున్నాం ముసాయిదా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ కమిటీ లో ఆయనతోపాటు మరి ఆరుగురు ఉన్నారు సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, కె. ఎం.మున్షి, సయ్యద్ మహమ్మద్ సదుల్లా, ఎన్.మాధవరావు వీరందరూ ఆ కమిటీ లో ఉన్నారు ఆ సమయానికి వారు పరిస్థితిలు ఎలా ఉండేవో మధ్యలో కాలం చెల్లి ఎంతమంది పోయారో ఈ పరిస్థితులన్నీ అందరికీ తెలుసు, అయితే అసత్యాలని ఈ మూర్ఖుడు హమారా ప్రసాద్ ఎలా ఖండించగలుగుతాడు ఇతను వయస్సు ఎంత 2026 లో పుట్టుకొచ్చినటువంటి ఒక నికృష్టుడు చెప్తున్నటువంటి ఈ అసత్య పుస్తక ఆవిష్కరణ ఎంత మాత్రమూ సభబు కాదు. ఈ విషయం అందరికీ తెలిసిన విషయమైనా ఎవరు స్పందించకపోవడం బాధాకరం. ఈ విషయంలో ప్రభుత్వం నాయకులు, అగ్ర నాయకులు, చిన్నల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరు ఈ విషయమును ఖండిస్తూ, గర్విష్టి అహంకారి అయినటువంటి హమారా ప్రసాద్ చేస్తున్న నిరాధార ఆరోపణను ఖండించాలని రైల్వే కోడూర్ సివిల్ కోర్టు వైస్ ప్రెసిడెంట్ మరియు ఏపీజీ అండ్ బిసి స్టేట్ డైరెక్టర్ పులెల రమేష్,అంబేద్కరిస్టులకు,అంబేద్కర్ అభిమానులకు, దేశ ప్రజలకు పిలుపునిచ్చారు, దేశంలోని అంబేద్కర్ అభిమానులు మేధావులు ఈ చర్యను ఖండిస్తూ నిరసనలు తెలియజేయాలని ఆయన కోరరు.

వినాయక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత వినాయక స్వామి విగ్రహాల పంపిణీ ముఖ్య అతిథిగా హాజరైన బొజ్జల బృందమ్మ..



రేణిగుంట సెప్టెంబర్ :12(రిపబ్లిక్ న్యూస్)

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ వినాయక చారిటబుల్ ట్రస్ట్ ఉచిత విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.వినాయక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ నేషనల్ టూరిజం డైరెక్టర్ శ్రీ తిరుమెర్ల సురేంద్రకుమార్ రెడ్డి 30 సంవత్సరాల క్రితం కేవలం 5 విగ్రహాలతో ప్రారంభించిన ఈ పంపిణీ, నేడు వేలాది విగ్రహాలను భక్తులకు ఉచితంగా అందించే స్థాయికి చేరడం విశేషం.సురేంద్ర కుమార్ రెడ్డి ప్రతి ఏటా ఎంతో నిష్టతో, భక్తిశ్రద్ధలతో ఈ పవిత్ర కార్యాన్ని నిర్వహిస్తున్నారని బృందమ్మ కొనియాడారు. సమాజహితం కోసం ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శనీయమని పేర్కొన్నారు.విఘ్నేశ్వరుని పూజ ప్రాశస్త్యాన్ని, వినాయక చవితి పండుగ సమాజంలో తెచ్చే ఆధ్యాత్మిక సమైక్యతను ఆమె ఎంతో వర్ణనాత్మకంగా వివరించారు. ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో కూడా సురేంద్ర కుమార్ రెడ్డి ఇలాంటి మరెన్నో దివ్యమైన సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజాదరణ పొందాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, వినాయక చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొక్కజొన్న రైతులను మోసం చేసిన దంపతులు అరెస్ట్

రూ.2 కోట్ల బకాయిలు.. 88 లారీల పంట కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడి

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 12)

రైతుల నుంచి మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి, పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించకుండా మోసం చేసిన ఆరోపణలపై దంపతులను ఓర్వకల్లు పోలీసులు అరెస్ట్ చేశారు. బేతంచర్లకు చెందిన షేక్ మహబూబ్ బాష (42), అతని భార్య షేక్ రిజ్వాన భాను (38)లను అరెస్ట్ చేసి కర్నూలులోని జేఎంఎఫ్‌సీ స్పెషల్ మొబైల్ కోర్టు ఎదుట హాజరుపరిచారు.

ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లె, కాల్వ తదితర గ్రామాలకు చెందిన రైతుల నుంచి సుమారు 88 లారీల మొక్కజొన్న పంటను మహబూబ్ బాష కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. అనంతరం ఆ పంటను వ్యాపారస్తులైన యనబోతుల నాగమ్మ, ఆకుల శ్రీనివాసరావులకు సరఫరా చేసినట్లు గుర్తించారు. ఈ వ్యవహారానికి సంబంధించి మహబూబ్ బాష, అతని భార్య రిజ్వాన భాను, వారి



బంధువులకు చెందిన హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంకు ఖాతాల ద్వారా నగదు లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. రైతులకు సుమారు రూ.4 కోట్లు చెల్లించినప్పటికీ, మరో రూ.2 కోట్ల వరకు బకాయి ఉన్నట్లు విచారణలో వెల్లడైంది.అలాగే వ్యాపారి ఆకుల శ్రీనివాసరావు బ్యాంకు ఖాతా నుంచి రూ.5 కోట్లకు పైగా మహబూబ్ బాష, రిజ్వాన భాను ఖాతాల్లోకి నగదు జమ అయినట్లు పోలీసులు గుర్తించారు. అందులో కొంత మొత్తాన్ని రైతులకు చెల్లించకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు విచారణలో వెల్లడైనట్లు డీఎస్పీ తెలిపారు.ఈ ఘటనపై ఓర్వకల్లు పోలీస్ స్టేషన్‌లో Cr.No.25/2026, సెక్షన్ 316(5) r/w 3(5) BNS కింద కేసు నమోదైంది. నిందితుల బ్యాంకు ఖాతాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, వాస్తవంగా ఎంత మేరకు మోసం జరిగింది, ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కర్నూలు డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర తెలిపారు.కర్నూలు రూరల్ సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు ఎస్ఐ సునీల్ కేసు వివరాలను వెల్లడించారు.

వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం

మంత్రి టీజీ భరత్ సూచన మేరకు గాయత్రి గో సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహణ

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 12)

రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ కర్నూలు నగరంలోని జిల్లా గోరక్షణ మహా సంఘం ఆవరణలో వరుణ యాగాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ సూచన మేరకు గాయత్రి గో సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య యాగ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వరుణ దేవుడిని ప్రార్థించారు.

ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మంత్రి టీజీ



భరత్ సూచన మేరకు వరుణ యాగం నిర్వహించినట్లు తెలిపారు. యాగం ఫలించి రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



కార్యక్రమంలో జిల్లా గోరక్షణ మహా సంఘం అధ్యక్షురాలు ఇల్లూరు రాజలక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్, గాయత్రి గో సేవా సమితి అధ్యక్షుడు జగదీష్ గుప్తా, కార్యనిర్వహణ అధికారి శోభ, టీఎస్ విజయ్ కుమార్, గుండా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలి

జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ సమావేశంలో వక్తలు

అనంతపురం సంక్షేమం, సెప్టెంబరు 12 (రిపబ్లిక్ న్యూస్):

ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధులు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా అధ్యక్షుడు సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జాతీయస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి సంస్థ సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా రామచంద్రనాయుడు, రామకృష్ణారెడ్డి, కంచుమర్తి బాబూరావు, మాధవీలత, చిట్టిబాబు, డానియేల్, తలారి లావణ్య తదితరులు పాల్గొని మాట్లాడారు.



ఉల్లంఘనలకు గురైన వారికి న్యాయం జరిగేలా కృషి

సమాజంలో అణగారిన, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలవడంతో పాటు హక్కుల ఉల్లంఘనలకు గురైన వారికి న్యాయం జరిగేలా కృషి చేయాల్సిన బాధ్యత సంస్థ సభ్యులపై ఉందన్నారు. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు న్యాయపరమైన అంశాలపై లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అధికారులను నేరుగా సంప్రదించలేని ప్రజలకు సంస్థ అండగా నిలిచి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఉచితంగా సేవలందిస్తూ, అవసరమైన సందర్భాల్లో న్యాయవాదుల సహకారంతో ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థకు దేశవ్యాప్తంగా సుమారు 6 వేల మంది సభ్యులు ఉన్నారని, ప్రజలకు చేరువైన సంస్థగా మంచి గుర్తింపు పొందుతోందని ప్రతినిధులు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సంస్థ ప్రధాన లక్ష్యం

సభ్యులు పదవులు తీసుకుని నిశ్శబ్దంగా ఉండకుండా, సంస్థ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు పనిచేయాలని సూచించారు. స్వార్థానికి తావులేకుండా నైతిక విలువలను పాటిస్తూ సేవా కార్యక్రమాలను విస్తరించి అంతర్జాతీయ స్థాయిలో సంస్థకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.పర్యావరణ పరిరక్షణకు కూడా సంస్థ ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఆగస్టులో "వనమనం" కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి సభ్యుడు 10 నుంచి 20 మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లక్ష మొక్కలు నాటే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి పోరాడటమే సంస్థ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

రోడ్డు ప్రమాదంలో అదుపుతప్పి తను డ్రైవ్ చేస్తున్న లారీకింద పడి డ్రైవర్ మృతి.







రైల్వే కోడూరు సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్.

ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు, కడప చెన్నై జాతీయ రహదారి చిన్నఓరంపాడుకు కూత వేటు దూరంలో ఉన్న పాములేరు వంక బ్రిడ్జి మీద తాడిపత్రి నుండి రేణిగుంట వైపు వెళుతున్న లోడుతో కూడిన లారీ వెళుతున్న క్రమంలో ఏం జరిగిందో తెలియదు గానీ అదుపుతప్పి డ్రైవింగ్ చేస్తున్న ఆ లారీ డ్రైవర్ కింద పడిపోవడంతో ఆ లారీ ఆయన కాళ్లు మీదుగా వెళ్లిపోవడంతో రెండు కళ్ళు విరిగి తెగిపోయిన క్రమంలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలేశారు ఈ సంఘటన శనివారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల 50 నిమిషాలకు జరిగినదని స్థానికులు తెలియజేశారు డ్రైవర్ పేరు మురళి అని సుమారు 4ా సంవత్సరాలు వయసు ఉండవచ్చని స్థానికులు తెలియజేశారు సంఘటన జరిగిన వెంటనే ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకుని శివపంచినామా చేసి మృతదేహాన్ని రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపినట్లు తెలిసింది,

లారీని తప్పించబోయి బోల్తాపడ్డ ఆటో వ్యక్తికి గాయాలు.



కడప చెన్నై జాతీయ రహదారి 716 నెంబర్ రోడ్డు మీద మామండూరు సమీపాన తిరుపతి నుంచి కోడూరు వైపుకు వస్తున్న మినీ ఆటో, కడప సైడ్ నుండి రేణిగుంట వైపు దురుసుగా వస్తున్న లారీని తప్పించబోయి విను ఆటో బోల్తా పడింది ఈ ప్రమాదంలో మినీ ఆటో డ్రైవర్ గాయాలపాలు అయినట్లు స్థానికులు తెలియజేశారు గాయపడ్డ వ్యక్తిని రైల్వేకోడూరు పట్టణ వైసిపి నాయకుడు రమేష్ చికిత్స నిమిత్తం రైల్వేకోడూరు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

భాస్కర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తోపుదుర్తి కవిత -ఘనంగా తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ప్రథమ వర్ధంతి












అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్): వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, స్వర్గీయ తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ప్రథమ వర్ధంతిని శనివారం తోపుదుర్తి గ్రామంలోని ఆయన తోటలోని ఘాట్ వద్ద ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భాస్కర్ రెడ్డి సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఘాట్ వద్ద నివాళులర్పించారు. పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కదిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మక్బూల్‌తో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్తాం

మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తోపుదుర్తి కవిత మాట్లాడుతూ భాస్కర్ రెడ్డి ప్రజల కోసం నిరంతరం పనిచేసిన నాయకుడని అన్నారు. ఆయన ఆశయాలు, ప్రజా సేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, అభిమానులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాఫర్, జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున, సెక్రెటేరియట్ సభ్యులు పి.రామకృష్ణ, కేశవరెడ్డి, అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ రెడ్డివారి రెహమ్యా నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ మార్క్.ఆత్మకూరు మండల కార్యదర్శి శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకట నాయక్, నగర కార్యదర్శి సమీర్ తదితరులు హాజరై నివాళులర్పించారు.భాస్కర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో తోపుదుర్తి గ్రామంలో సందడి నెలకొంది. పెద్ద సంఖ్యలో పాల్గొన్న వారు ఆయన సేవలను స్మరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు.

కేజీబీవీలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

విద్యార్థుల సమస్యలపై ఆరా -మౌలిక వసతులపై అధికారులకు ఆదేశాలు





శింగనమల సంక్షేమం, సెప్టెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, మరుగుదొడ్లు, విద్యార్థుల వసతి సౌకర్యాలు, పరిసరాలను పరిశీలించిన ఆమె,విద్యార్థులు, సిబ్బందితో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్య, భోజనంపై విద్యార్థుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి కంప్యూటర్ రూమ్ నిర్మాణానికి రూ.18.50 లక్షలు, మేజర్ రిపేర్స్‌కు రూ.8.94 లక్షలు, కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్‌లకు రూ.23.10 లక్షల చొప్పున ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు.పాఠశాలలో నీటి సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే పంచాయతీ నీటి కనెక్షన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. రూ.2 లక్షల అంచనా వ్యయంతో సంపు నిర్మాణం చేపడుతున్నామని, రెండు రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. కేజీబీవీకి నీటి కనెక్షన్ ఇవ్వడం వల్ల గ్రామంలో నీటి కొరత ఏర్పడుతుందనే ఆందోళన అవసరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పగటి సమయంలో గ్రామస్తులు నీటిని వినియోగించుకునేలా, రాత్రి సమయంలో పాఠశాల అవసరాలకు సంపులో నీటిని నింపుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పులు, పర్యావరణంపై వాటి ప్రభావం గురించి ఎమ్మెల్యే విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యతని, కేజీబీవీలో గుర్తించిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఎంపి డి ఓ, ఆర్‌డబ్ల్యూఎస్, మండల విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.

స్త్రీనిధి రుణాల్లో రూ.30 లక్షల అవకతవకలు

సంగారెడ్డి జిల్లాలో వెలుగులోకి ఘరానా మోసం

అవకతవకలు- సంఘ సభ్యుల ఆగ్రహం



హైదారాబాద్, సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):సంగారెడ్డి జిల్లా కంది మండలం పాతకంది గ్రామ సంఘంలో మహిళా సంఘాలకు మంజూరైన స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ రుణాల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు తేలింది. వివిధ మహిళా సంఘాల పేర్లపై మంజూరైన రుణాల్లో సుమారు రూ.30 లక్షల మేర నిధులను మాజీ వీవోఏ వినియోగించినట్లు విచారణ నివేదికలో వెల్లడైనట్లు సమాచారం. రుణాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న మహిళలకు ఈ వ్యవహారం తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. దీంతో సదురు మహిళా సభ్యులు మంగళవారం కందిలో నిర్వహించిన డ్వాక్రా మహిళా సంఘాల సమావేశంలో అధికారులను నిలదీశారు.వీవోఏ మార్పు.. వెబ్‌సైట్‌లో నమోదు కాలేదంటూ నివేదిక గత ఏడాది జనవరిలో గ్రామ సంఘం వీవోఏను తొలగించి కుమ్మరి పుష్పలతను కొత్త వీవోఏగా ఎన్నుకున్నట్లు విచారణ నివేదికలో పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు ఆమె పేరు సెర్ప్ ఐబీ వెబ్‌సైట్‌లో నమోదు కాలేదని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అయినప్పటికీ రూ.50 వేల గౌరవ వేతనం డ్రా చేసి ఆమెకు చెల్లించినట్లు నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. గ్రామ సంఘ సమావేశాలకు మండల సమాఖ్య నుంచి కమ్యూనిటీ కోఆర్డినేటర్ క్రమం తప్పకుండా హాజరు కాకపోవడం, ఏపీఎం స్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ అవకతవకలకు అవకాశం ఏర్పడినట్లు విచారణ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. విచారణలో సుమారు రూ.30 లక్షల మేర అవకతవకలు వెలుగులోకి వచ్చినట్లు అధికారులు గుర్తించినప్పటికీ.. ఇప్పటి వరకు మాజీ వీవోఏపై కఠిన చర్యలు తీసుకోలేదని మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సంబంధిత మహిళా సంఘాలకు కొత్త రుణాల మంజూరు కూడా నిలిచిపోయింది.తమకు రావాల్సిన రుణాలను వెంటనే మంజూరు చేయడంతో పాటు, నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. తమ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ రుణాలపై ఆధారపడుతున్న తమకు ఈ పరిణామం తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని వారు పేర్కొంటున్నారు. బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

జగన్.. డీఎస్సీపై ఎందుకీ రాద్ధాంతం

ఎమ్మెల్యే దగ్గుపాటి ఫైర్

డీఎస్సీ ఏంటో తెలియకే ఆరోపణలా

16,347 పోస్టులు భర్తీ చేశాం

అవకతవకలుంటే నిరూపించండి

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్): డీఎస్సీ చుట్టూ రాజకీయ రగడ మళ్లీ రాజుకుంటోంది. మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు కూటమి ప్రభుత్వం ఘాటుగా కౌంటర్ ఇస్తోంది. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మండిపడ్డారు. డీఎస్సీ అత్యంత పారదర్శకంగా నిర్వహించామని.. అవకతవకలు జరిగాయని చెబుతున్న వారు ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు.

నగరంలోని శ్రీనగర్ కాలనీలో నీరుప్రగతి పార్కు సర్కిల్ వద్ద రూ.80 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శనివారం భూమిపూజ చేశారు.

శ్రీనగర్ రూపురేఖలను మార్చేలా అభివృద్ధి పనులు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో నగర అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించిందన్నారు.రూ.1,300 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రూ.1,300 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. నగరంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల కోసం రూ.250 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. గత ఐదేళ్లలో రోడ్లు, డ్రైనేజీల విషయంలో వైసీపీ ప్రభుత్వం కనీస శ్రద్ధ చూపలేదని ఆరోపించారు. కాలువల శుభ్రతను కూడా పట్టించుకోలేదని విమర్శించారు.శ్రీనగర్ కాలనీలోనే రూ.2 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, తాజాగా రూ.80 లక్షలతో మరో సీసీ రోడ్డుకు భూమిపూజ చేశామని తెలిపారు. 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్లను పూర్తి చేస్తున్నామని చెప్పారు. శ్రీనగర్ కాలనీ రూపురేఖలను మార్చేలా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో మరో రూ.350 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. కేవలం రెండేళ్లలోనే అనంతపురం నగర అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు రూ.600 కోట్లు కేటాయించారని తెలిపారు.

డీఎస్సీపై వైసీపీది బురద రాజకీయం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిందని దగ్గుపాటి ప్రసాద్ గుర్తుచేశారు. 16,347 ఉపాధ్యాయ పోస్టులను కేవలం 150 రోజుల్లోనే భర్తీ చేశామని చెప్పారు. ఇంత పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించినా వైసీపీ నేతలు అవినీతి, అక్రమాలంటూ ఆరోపణలు చేయడం రాజకీయ దురుద్దేశంతోనేనని విమర్శించారు.డీఎస్సీపై బహిరంగ చర్చకు రావాలని మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరినా వైసీపీ నేతలు స్పందించలేదన్నారు. ఉదయం లేచినప్పటి నుంచి డీఎస్సీపై ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్‌తో పాటు బుగ్గయ్య చౌదరి, కోనంకి గంగారం, సరిపుటి రమణ, సంగా తేజస్విని, రాజారావు, గోళ్ల సుధాకర్‌నాయుడు, సాకే లక్ష్మీనరసింహ, పొట్లూరి కేశవనాయుడు, కృష్ణకుమార్, నెట్టెం బాలకృష్ణ, చేపల హరి, గోపాల్‌గౌడ్, శ్రీవర్ధన్, మల్లెల దుర్గేష్, గోనుగుంట్ల అమర్‌నాథ్, పాటిల్ మధుకుమార్, ముకేష్, దాడి రమేష్, బండి కాశి, కదిరప్ప, రమాదేవి, సుజాతమ్మ, అయేషా నేహా, దాసరి చంద్రకళ, ప్రశాంతి, అలివేలమ్మ, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.



పౌల్ట్రీ రంగానికి కొత్త ఊపిరి

భారీ ప్యాకేజీతో ఊతమందించారు

మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



అమరావతి, సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలో పౌల్ట్రీ రంగాన్ని బలోపేతం చేసి, పౌల్ట్రీ రైతులకు పూర్తి స్థాయి అండగా నిలిచేందుకు 'ఏపీ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ పాలసీ 2026--29'కు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో పౌల్ట్రీ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను కలిసిన సందర్భంగా మాట్లాడిన మంత్రి... ఈ రంగం అభివృద్ధికి రూ.657 కోట్ల భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించామని వెల్లడించారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను పెంచడమే ఈ పాలసీ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా కోళ్ల ఫారాలు, హేచరీల రుణాలపై 4 శాతం వడ్డీ రాయితీ, లో-టెన్షన్ ఫారాలకు యూనిట్‌కు రూ.3.75, ఫీడ్ మిక్సింగ్ యూనిట్లకు రూ.4.75 టారిఫ్ క్రమబద్ధీకరణ కల్పించామన్నారు. కొత్త ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్డ్ (జుజ) పౌల్ట్రీ షెడ్లకు రూ.25 లక్షల వరకు, పాత షెడ్ల ఆధునీకరణకు రూ.20 లక్షల వరకు 25 శాతం క్యాపిటల్ సబ్సిడీ అందించే అవకాశం కల్పించామని తెలిపారు. బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ ద్వారా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏటా 2,720 మదర్ పౌల్ట్రీ యూనిట్లను స్థాపిస్తామన్నారు. పీపీపీ విధానంలో విజయవాడ, విశాఖపట్నం, చిత్తూరు కేంద్రాలుగా ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని, ఫీడ్ వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్రంతో చర్చించి నూక బియ్యం సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

స్థానిక పోరుకు జనసేన సమాయత్తం

భవిష్యత్ వ్యూహం

క్షేత్రస్థాయి సమన్వయంపై కీలక చర్చ

అనంతపురం సంక్షేమం , సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):

స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ సమాయత్తమవుతోంది. ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై ఆ పార్టీ నేతలు దృష్టి సారించారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాకు విచ్చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సమన్వయ కమిటీ జిల్లా కో-ఆర్డినేటర్ సామినేని ఉదయభానును జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చొప్పా చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా



కలిశారు.అనంతరం నిర్వహించిన సమన్వయ సమావేశంలో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీని విజయపథంలో నడిపించేందుకు అనుసరించాల్సిన భవిష్యత్ వ్యూహం, కార్యాచరణ, నియోజకవర్గ స్థాయి సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచడంతో పాటు ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ప్రజలతో మరింత మమేకం కావాల్సిన అవసరంపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. అనంతపురం పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల కో-ఆర్డినేషన్ టీమ్, సపోర్ట్ టీమ్ సభ్యులు సమావేశంలో పాల్గొని పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే సమన్వయంతో ముందుకు సాగాలని నాయకులు నిర్ణయించినట్లు జనసేన వర్గాలు తెలిపాయి.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

25,000 క్యాబ్ డ్రైవర్ల సమ్మె..

శంషాబాద్‌లో ప్రయాణికులకు ఇబ్బందులు

హైదరాబాద్ సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ)లో క్యాబ్ సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ) ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నుంచి దాదాపు 25,000 మంది క్యాబ్ డ్రైవర్లు సమ్మె చేపట్టారు. ఓలా, ఉబెర్, రాపిడో వంటి ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఎయిర్‌పోర్ట్ ట్రిప్పులను డ్రైవర్లు పూర్తిగా బహిష్కరించారు.

ప్రభుత్వం 2022 డిసెంబర్ 9న జారీ చేసిన జీవో 46ను తక్షణమే అమలు చేయాలన్నది డ్రైవర్లు ప్రధాన డిమాండ్. ఈ జీవో ప్రకారం, ఎయిర్‌పోర్ట్ ప్రీపెయిడ్ సర్వీసులకు కిలోమీటరుకు రూ. 21 చొప్పున ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుతం తమకు



కిలోమీటరుకు కేవలం రూ. 12 నుంచి రూ. 15 మాత్రమే అందుతున్నాయని యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ ఆరోపించారు.

ఈ అంశంపై ఆగస్టు 31న కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు, కంపెనీల యాజమాన్యాలతో కీలక సమావేశం జరిగింది. జీవో నిబంధనల ప్రకారం ఛార్జీలు చెల్లించాలని అధికారులు ఆదేశించినప్పటికీ, సదరు కంపెనీలు వాటిని బేఖాతరు చేశాయని యూనియన్ ఆవేదన వ్యక్తం చేసింది.

"మేము ఎలాంటి ప్రత్యేక సౌకర్యాలు కోరడం లేదు. మాకు దక్కాల్సిన చట్టబద్ధమైన ఛార్జీలతో పాటు వృత్తిపరమైన గౌరవం, సమానత్వం కావాలి" అని అన్నారు. ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించి, లిఖితపూర్వక హామీ ఇచ్చేందుకు ప్రభుత్వం వెంటనే సంబంధిత భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేయాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది.

మన డైట్ మారాలి..

అప్పుడే భారత్‌లో మరింత మంది ఛాంపియన్లు: వేదాంత్ మాధవన్

భారత్‌లో క్రీడా ప్రతిభకు కొదవ లేదన్న వేదాంత్ మాధవన్
ఆహారపు అలవాట్లలో మార్పు అవసరమని వ్యాఖ్య
ప్రొటీన్ ఎక్కువగా తీసుకోవాలని సూచన
డైటీషియన్ సలహాలతో తన ఫిట్‌నెస్ మెరుగైందని వెల్లడి
ఆసియా క్రీడల్లో 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో పోటీ

న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
భారత్‌లో ప్రతిభకు కొదవ లేదని.. కానీ ఆ ప్రతిభకు తగ్గ ఫలితాలు రావాలంటే ఆహారపు అలవాట్లలో మార్పు రావాలని ప్రముఖ నటుడు ఆర్. మాధవన్ కుమారుడు, స్విమ్మర్ వేదాంత్ మాధవన్ అభిప్రాయపడ్డాడు. సరైన ఆహారం, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే భారత్ నుంచి మరింత మంది అత్యుత్తమ క్రీడాకారులు రావచ్చని చెప్పాడు. ప్రస్తుతం ఆసియా క్రీడలకు సిద్ధమవుతున్న అతడు.. భారత క్రీడారంగం ఎదుర్కొంటున్న అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నాడు.

2026 ఆసియా క్రీడలు జపాన్‌లోని ఐచి ప్రిఫెక్చర్ (రాష్ట్రం), నాగోయాలో సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరగనున్నాయి. ఈ పోటీల్లో వేదాంత్ భారత్ తరఫున స్విమ్మింగ్‌లో బరిలోకి దిగనున్నాడు. శ్రీహరి నటరాజ్, సాజన్ ప్రకాశ్ వంటి అనుభవజ్ఞులైన స్విమ్మర్లతో కలిసి అతడు



పోటీపడనున్నాడు.

పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వేదాంత్ మాట్లాడుతూ.. భారతీయుల్లో సహజంగానే మంచి ప్రతిభ ఉంటుందన్నాడు. ఆహారం, క్రమశిక్షణ, ప్రేరణపై మరింత దృష్టి పెడితే ప్రపంచ స్థాయిలో మంచి క్రీడాకారులను తయారు చేయొచ్చని అభిప్రాయపడ్డాడు.

భారతీయుల ఆహారంలో ప్రొటీన్ మరింత పెరగాల్సిన అవసరం ఉందని వేదాంత్ చెప్పాడు. శరీర నిర్మాణంలో కొన్ని ప్రత్యేక లక్షణాల వల్ల కొవ్వు నిల్వ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వివరించాడు. అందుకే సరైన ఆహారంతో శరీరాన్ని తీర్చిదిద్దుకోవడం ముఖ్యమన్నాడు.

తాను కూడా డైటీషియన్ సలహాలు తీసుకుంటున్నట్లు తెలిపాడు. ఆహారంలో మార్పులు చేసుకోవడం వల్ల తన ఫిట్‌నెస్, వేగంలో మంచి మార్పు కనిపించిందని చెప్పాడు. భారతీయులు తమ ఆహారంపై శ్రద్ధ పెడితే ఉన్న ప్రతిభను మరింతగా ఉపయోగించుకోగలమని అభిప్రాయపడ్డాడు. వేదాంత్ ప్రధానంగా లాంగ్ డిస్టెన్స్ స్విమ్మర్. అయితే ఆసియా క్రీడల్లో 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో పోటీ పడనున్నాడు. ఇది తనకు అలవాటైన విభాగానికి భిన్నమని చెప్పాడు. గత కొన్ని నెలలుగా వెయిట్ ట్రైనింగ్, స్ట్రెంత్ కండిషనింగ్‌పై ఎక్కువగా దృష్టి పెట్టినట్లు తెలిపాడు. ముఖ్యంగా కాళ్ల బలం, కిక్స్, చీలమండల సౌలభ్యాన్ని మెరుగుపరుచుకుంటున్నానని చెప్పాడు.

ప్రపంచ స్థాయి పోటీల్లో కోట్లాది మంది చూపు మనపై ఉన్నప్పుడు ఒత్తిడి సహజమేనని వేదాంత్ అన్నాడు. అలాంటి సమయంలో తాను గెలవగలననే నమ్మకం క్రీడాకారుడికి ఉండాలని చెప్పాడు.

విజయం సాధించాలంటే కొంత ఆత్మవిశ్వాసం, గెలవాలనే పట్టుదల అవసరమని పేర్కొన్నాడు. పెద్ద లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు సాగితే కనీసం దాని దిశగా అయినా చాలా దూరం వెళ్లగలమని చెప్పాడు.

భక్తి ఉత్సవం..
బాధ్యతే రక్షణ కవచం!

గణేష్ ఆగమనం.. ఉత్సాహం ఉండాలి, ఉన్మాదం కాదు!

వినాయకుడి వేడుక.. ప్రమాదాలకు తావులేకుండా!
భక్తి బాటలో భద్రత.. గణేష్ ఆగమనానికి ఇదే స్ఫూర్తి!
గణేష్ ఆగమన్: సంబరాల మధ్య జాగ్రత్తలే శ్రీరామరక్ష!
గణపతి ఆగమనం.. ప్రతి అడుగూ అప్రమత్తం!
ఉత్సవం మనదే.. బాధ్యత కూడా మనదే!
గణేష్ ఆగమన్‌లో భక్తితో పాటు భద్రతే ముఖ్యం

హైదరాబాద్ /అమరావతి సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
వినాయక చవితి సందర్భంగా గణనాథుడి ఆగమనం ప్రతి ప్రాంతంలో ఆధ్యాత్మిక సందడి, భక్తి ఉత్సాహాన్ని నింపుతుంది. యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయక విగ్రహాలను మండపాలకు తరలించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ ఉత్సాహం ఎక్కడా ప్రమాదాలకు దారితీయకుండా నిర్వాహకులు, భక్తులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గణేష్ ఆగమన్ సమయంలో ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ఊరేగింపుకు సంబంధించిన మార్గాన్ని ముందుగానే నిర్ణయించుకుని, పోలీసు శాఖకు సమాచారం అందించడం మంచిది. ప్రధాన రహదారులు పూర్తిగా దిగ్బంధం కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలి. అంబులెన్స్‌లు, ఫైర్ సర్వీసులు వంటి అత్యవసర వాహనాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

విగ్రహాలను తరలించే వాహనాల విషయంలో మరింత అప్రమత్తత అవసరం. వాహన సామర్థ్యానికి మించి భక్తులను ఎక్కించకూడదు. వాహనం కదులుతున్న సమయంలో ఎవరూ దానిపై నిలబడటం, వేలాడటం లేదా ప్రమాదకర విన్యాసాలు



చేయడం చేయరాదు. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపకుండా నిర్వాహకులు నిర్ధారించాలి.

యువత ఉత్సాహంతో బైక్‌లపై ర్యాలీలు, వేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి. భక్తి కార్యక్రమం ఆనందంగా సాగాలంటే ప్రతి ఒక్కరి ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి.

శబ్ద కాలుష్యం విషయంలో కూడా బాధ్యత అవసరం. అధిక శబ్దంతో డీజేలు, సౌండ్ సిస్టమ్‌లు ఉపయోగించడం వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా శబ్ద పరిమితులను పాటించడం నిర్వాహకుల బాధ్యత.

విద్యుత్ తీగలు ఉన్న ప్రాంతాల్లో భారీ విగ్రహాలను తరలించేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించాలి. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా ఉండేలా చూసుకోవాలి. అగ్నిప్రమాదాలను నివారించేందుకు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వంటి ప్రాథమిక భద్రతా పరికరాలు అందుబాటులో ఉంచడం మంచిది.

అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కూడా గణేష్ ఉత్సవాల్లో ముఖ్యమైన అంశం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌కు బదులుగా పర్యావరణహిత మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ఊరేగింపు అనంతరం రోడ్లపై చెత్త పేరుకుపోకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి.

చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఊరేగింపులో పాల్గొన్నప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. జనసమ్మర్ధంలో పిల్లలు తప్పిపోకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు, అగ్నిమాపక, వైద్య సిబ్బందిని సంప్రదించే విధానం గురించి నిర్వాహకులకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి.

వినాయకుడి ఆగమనం భక్తికి ప్రతీక. ఆ భక్తి మరొకరికి ఇబ్బంది కలిగించకుండా, ఎవరి ప్రాణానికీ ప్రమాదం కలగకుండా సాగినప్పుడే ఉత్సవానికి అసలైన అర్థం చేకూరుతుంది.

అందుకే "భక్తి మనసులో ఉండాలి.. బాధ్యత ప్రతి అడుగులో ఉండాలి" అనే సందేశంతో గణేష్ ఆగమన్‌ను ప్రశాంతంగా, క్రమశిక్షణతో, పర్యావరణహితంగా నిర్వహిద్దాం. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియేలా, ప్రతి ఊరేగింపు సురక్షితంగా సాగేందుకు అందరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి.

లైంగిక వేధింపుల ఆరోపణలు..

'ఢీ-10' డ్యాన్స్ షో విన్నర్ రాజు అరెస్ట్

హైదరాబాద్ సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన 'ఢీ-10' డ్యాన్స్ షో విజేత రాజును హైదరాబాద్ మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా సినిమా అవకాశాలు ఇప్పిస్తానని చెప్పి మోసం చేశాడని ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది.వివరాల్లోకి వెళితే.. ఓ యువతి ఈ నెల 9న మియాపూర్ పోలీసులకు రాజుపై ఫిర్యాదు చేసింది. తనను లైంగికంగా వేధించాడని, సినీ రంగంలో అవకాశాల పేరుతో వంచించాడని ఫిర్యాదులో పేర్కొంది. దీని ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆరోపణలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు లభించడంతో రాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.అయితే, రాజు అరెస్ట్ విషయాన్ని పోలీసులు ఇన్ని రోజులు గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ వార్త బయటకు రావడంతో చర్చనీయాంశంగా మారింది. యువతి చేసిన ఆరోపణలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు ముగిసిన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.

శ్రీకాకుళం నుంచి పల్నాడు వరకు వర్షాలు..
ఏపీఎస్డీఎంఏ అలర్ట్

అమరావతి సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో రానున్న కొన్ని గంటల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రాగల 6 గంటల పాటు శ్రీకాకుళం నుంచి పల్నాడు వరకు ఉన్న జిల్లాల్లో అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.



ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లో రాగల రెండు గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ వర్షాలతో పాటు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. పైన పేర్కొన్న మూడు జిల్లాలు మినహా మిగిలిన చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల హెచ్చరికల దృష్ట్యా, అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు.

ప్రపంచంలోనే నాలుగో స్థానానికి!

విదేశీ మారక నిల్వల్లో భారత్ సరికొత్త రికార్డు..

న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరో కీలక మైలురాయిని అందుకుంది. ఆర్బీఐ చేపట్టిన ప్రత్యేక పథకం కారణంగా దేశంలోకి డాలర్ల ప్రవాహం రికార్డు స్థాయిలో పెరగడంతో, విదేశీ మారక నిల్వలు (ఫారెక్స్ రిజర్వ్) ఆల్-టైమ్ గరిష్ఠానికి చేరాయి. దీంతో ఫారెక్స్ నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యాను అధిగమించి భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థానానికి ఎగబాకింది.



'బ్లూమ్‌బర్గ్' డేటా ప్రకారం.. సెప్టెంబర్ 4తో ముగిసిన వారంలో భారత ఫారెక్స్ నిల్వలు ఏకంగా 44.9 బిలియన్ డాలర్లు పెరిగి, 785.7 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 75,07,796 కోట్లు) రికార్డు స్థాయికి చేరాయి. ఈ భారీ పెరుగుదలతో ఇప్పటివరకు నాలుగో స్థానంలో ఉన్న రష్యాను భారత్ వెనక్కి నెట్టింది. ప్రస్తుతం ఈ జాబితాలో చైనా, జపాన్, స్విట్జర్లాండ్ మాత్రమే భారత్ కంటే ముందున్నాయి.ఆర్బీఐ ఈ ఏడాది జూన్ 8న ప్రవేశపెట్టిన ఫారెన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (బ్యాంక్) డిపాజిట్ల (ఖీజచీ=-దీ) స్పెషల్ స్వాప్ పథకానికి అనూహ్య స్పందన లభించడమే ఈ డాలర్ల వరదకు ప్రధాన కారణంగా నిలిచింది. ఈ పథకం ద్వారా కేవలం 11 వారాల్లోనే దేశంలోకి 73 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. నిర్దేశిత లక్ష్యం గడువు కంటే ముందే నెరవేరడంతో, ఆర్బీఐ ఈ పథకాన్ని సెప్టెంబర్ 30కి బదులుగా ఆగస్టు 31నే ముగించింది. అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గడంతో దేశ పసిడి నిల్వల విలువ 2.59 బిలియన్ డాలర్లు తగ్గినా, డాలర్ల ప్రవాహం అధికంగా ఉండటంతో మొత్తం నిల్వలు భారీగా పెరిగాయి.

విదేశీ మారక నిల్వలు ఇంత భారీగా పెరగడం దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు సంకేతమని, ఇది రూపాయి విలువలో హెచ్చుతగ్గులు వచ్చినప్పుడు స్థిరీకరించేందుకు ఆర్బీఐకి మరింత బలాన్ని ఇస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ఏపీలో మద్యం షాపుల లైసెన్సులు
మరో ఏడాదికి పొడిగింపు

అమరావతి సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని మద్యం దుకాణాల లైసెన్సులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 ఎక్సైజ్ విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,736 మద్యం దుకాణాల లైసెన్సుల గడువును మరో ఏడాది పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పొడిగింపు నిర్ణయం అక్టోబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది.



ప్రస్తుత లైసెన్సుదారులు తమ అనుమతులను పునరుద్ధరించుకునేందుకు (రెన్యువల్) ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఎవరైనా లైసెన్సులను పునరుద్ధరించుకోని పక్షంలో, ఆయా దుకాణాలను లాటరీ పద్ధతి ద్వారా కొత్తవారికి కేటాయిస్తారు. ఈ లాటరీ ప్రక్రియలో పాల్గొనాలనుకునే వారు దరఖాస్తు రుసుము కింద తిరిగి చెల్లించబడని (నాన్-రిఫండబుల్) రూ. 3 లక్షలను చెల్లించాల్సి ఉంటుంది.కొత్త పాలసీలో భాగంగా ప్రభుత్వం నిఘా వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేసింది. ప్రతి మద్యం దుకాణంలోనూ తప్పనిసరిగా నాలుగు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. నిబంధనల ఉల్లంఘనలను నిశితంగా పరిశీలించేందుకు 24 గంటల పాటు పనిచేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను ప్రభుత్వం అమలు చేయనుంది.మరోవైపు, అక్రమ మద్యం తయారీ, విక్రయాలకు సంబంధించిన సమాచారం అందించిన వారికి ప్రభుత్వం రూ. లక్ష వరకు రివార్డును ప్రకటించింది. ఈ నూతన విధానం ద్వారా మద్యం అమ్మకాలపై పూర్తిస్థాయి నియంత్రణ సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది.

జగన్నాథ్ పూర్ గ్రామంలోఅంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసాల ఉత్సవాలు





రాయికల్ మండలం సెప్టెంబర్,12(రిపబ్లిక్ న్యూస్)

పోషణ మాసం మహోత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబర్ 09నుండి అక్టోబర్ 08వరకు నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమాలలో భాగంగా శనివారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాషోత్సవాలను గ్రామ సర్పంచ్. పరాచ. శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ లు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహార ల గురించి వివరించారు. అనంతరం పిల్లలు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం పోషక మాస ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం సర్పంచ్. పరాచ. శంకర్, ఉప సర్పంచ్. కుర్ర. మల్లయ్య, అంగన్వాడీ టీచర్, ప్రభావతి, అంగన్వాడీ ఆయా జయసుధ, రేణుక, జంగుభాయి, పద్మ, గర్భిణీ స్త్రీలు,బాలింతలు, కిషోర బాలికలు, తల్లులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు

మనం ఆరాధించే దేవుడికి, దేవాలయాలకు అగౌరవం కలిగితే గౌరవాన్ని కాపాడటమే నిజమైన భక్తి...

ఎవరి అస్తిత్వాన్ని వారు రక్షించుకుంటూ ఇతరుల అస్తిత్వాన్ని రక్షించడముతోనే వసుదైవ కుటుంబకము సాధ్యం...

రాయికల్ మండలం(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ లో ఘనంగా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర.. లక్ష్మీ పద్మావతి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర ఆలయ అర్చకులు తిరునగరి వేణుగోపాలాచార్య, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, బోడ్గం శ్రీకాంత్ రెడ్డి, కాశవేని రాజేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, బెజ్జారపు నరేందర్, ఉప్పుల చారి, ఎద్దండి రమేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని,ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం జరుగాలనీ, దేశద్రోహులు, విదేశీ విద్రోహుల నుండి ధర్మం, ధర్మపాలకులు రక్షించబడాలని, శ్రీరామ తత్వం నామము ధ్వారా దేశానికి ధర్మానికి రక్షణ కై కొనసాగుతున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర ఆలయంకు చేరుకోవడం అదృష్టమని అన్నారు. మనం ఆరాధించే దేవుడికి, దేవాలయాలకు అగౌరవం కలిగితే గౌరవాన్ని కాపాడటమే నిజమైన భక్తని, ఎవరి అస్తిత్వాన్ని వారు రక్షించుకుంటూ ఇతరుల అస్తిత్వాన్ని రక్షించడముతోనే వసుదైవ కుటుంబకము సాధ్యమని అన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి, కలశంలో శ్రీరామ అనిపిస్తూ అక్షింతలు వేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్లో ఆర్టీసీ బస్సు గుద్ది మరణించిన తిరుమల గంగాధర్





రాయికల్ మండలం

సెప్టెంబర్,12 (రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా ధరూర్ గ్రామంలో ఈ తెల్లవారుజామున జగిత్యాల వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సునెంబర్ టీ జి 21ఓ0041గుద్ది తిరుమల గంగాధర్ మరణించారు ఈరోజు పొద్దున తన ఇంటి నుండి సైకిల్ పై మెయిన్ రోడ్డు 563 నేషనల్ హైవే రోడ్డుపై సైకిల్ పై వెళ్తున్న తన తండ్రి తిరుమల గంగాధర్ను ఆర్ టి సి బస్ గుద్ది తల పగిలి మరణించారు అని గంగాధర్ కొడుకు అభిషేక్ తెలిపారు ఈ సందర్భంగా తండ్రి అభిషేక్ మాట్లాడుతూ మేము చిన్నగా టీ స్టాల్ నడుపుకొని బ్రతికే మా తండ్రి మరణించడాశీ పట్ల మా కుటుంబం పోషణ కరువాయే పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వము ఆదుకోవాలని అభిషేక్ కోరారు మృతునికి ఒక అమ్మాయి ఒక అబ్బాయి భార్య రాధ కలదు బస్సు డ్రైవర్ కత్తి సత్యనారాయణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య రాధా ప్రభుత్వాన్ని కోరారు

రాయికల్లో జోగ మీనయ్య సార్. మృతి పట్ల సంతాప తెలిపిన ఐ హెచ్ ఆర్ పి సి జిల్లా అధ్యక్షుడు ఆడపు రాజమౌళి



రాయికల్ మండలం సెప్టెంబర్,12(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో జోగ మీనయ్య సార్ రిటైర్మెంట్ మృతి చెందాడు అతను మృతి పట్ల ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి సంతాపం తెలిపారు రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో రోజుల నుండి ఇక్కడ పాఠశాలలో పనిచేస్తుండని ఎంతో సౌమ్యుడు అని ఆయన అన్నారు ఆయన మృతి పట్ల రాయికల్, రిటైర్ ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు సార్, మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి రాయికల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎలిగెటి అనిల్ కుమార్,మాజీ సర్పంచ్ ఏద్దశీడి భూమరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడుగన్నవరం ప్రభాకర్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, సురకంటి రాజిరెడ్డి ఆయన మరణం పట్ల సంతాపం తెలిపి ఆయన ఆత్మ శాంతి చేకూరాలని కోరారు

బాబాసాహెబ్ అంబేద్కర్ మీద కల్పితనాయకుడు పుస్తకాన్ని రద్దు చేయాలి.

రచయిత హమారా ప్రసాద్ ను అరెస్టు చేయాలి.







రైల్వే కోడూరు సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్.

ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు క్రాస్ వద్ద ఉన్న, బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల తో శనివారం సాయంత్రం నిరసన కార్యక్రమాలు చేపట్టాడం జరిగినది, బాబా సాహెబ్ అంబేద్కర్ మీద వివాదాస్పద పుస్తకాన్ని రచిస్తున్న హమారా ప్రసాదును ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరెస్టు చేయాలని వివాదాస్పద పుస్తకాన్ని రద్దు చేయాలని అంబేద్కర్ రిస్టులు ఆయన అభిమానులు ఈ చర్యను ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన చేయడం జరిగినదిఈ సందర్భంగా అంబేద్కర్ వాది సీనియర్ పాత్రికేయులు డాక్టర్ బి.ఆర్ రమణ మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రత్న,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై ఓ ప్రబుద్ధుడు, నీచుడు జంతువుఅనుచిత వ్యాఖ్యలు చేస్తూ అంబేద్కర్ కల్పిత నాయకుడనే పుస్తకాన్ని రచించి కొద్ది రోజుల్లో ఆవిష్కరించడం జరుగుతుందని ఆ పుస్తకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి రద్దు చేయాలని ప్రభుత్వం ఆ ప్రబుద్ధుడు పైన కఠిన చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో ఖండిస్తూ , పలు విమర్శలు చేశారు,అంతేకాకుండా భారతదేశంలో ఉన్న పౌరులంతా కులమతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నేటికీ స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తికావస్తున్న ఇప్పటికీ ఏటువంటి మేధావులు ఏటువంటి అగ్రవర్ణాల వారు డాక్టర్ అంబేద్కర్ ను విమర్శించలేదని పుట్టగొడుగుల్లా పుట్టకొచ్చి ఓ నిజాన్ని పదే పదే అబద్ధముగా మార్చడంతో భావితరాల ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలని ఆ మూర్ఖుడు ఈ నిజం అబద్ధం ఏమోనని అపోహలుగా నిలిచిపోతాయని ఉద్దేశంతో ఇలాంటి చౌకబారు పుస్తకం వ్యాకులు చేసేవారిని ఆదిలోనే ఉక్కు పాదంతో తొక్కి వేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఇలాంటి వ్యాఖ్యలు అంతం చేయాలని కోరుతున్నామన్నారు దేశవ్యాప్తంగా అంబేద్కర్ వాదులు రోడ్డుపైకొచ్చి రాస్తారోకోలు ధర్నాలు చేసి కల్పిత నాయకుడు పుస్తకం రాసిన హమారా ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని అంబేద్కర్ వాదులు రాష్ట్ర అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు పోలమనేని మల్లికార్జున, కార్యదర్శి శ్రీనివాసులు, పత్రిక ప్రతినిధులు చిన్నయ్య, గొంజిపల్లి హరి,డేగల మహేశ్వర,నారాయణ పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు అంతేకాకుండా ఒక నాయకుడిని కొందరు వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగా. మాట్లాడితే వారిని అరెస్టు చేసి కేసులు పెడుతున్నారు కానీ ప్రపంచ మేధావి దేశానికి దశ దిశ మార్గదర్శకుడు దిక్సూచి ఎన్నో సేవలు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటే అటు దళిత నాయకులు కానీ,దళిత ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీలు,మంత్రులు రాష్ట్రంలో ఉన్న మేధావులు నాయకులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కనీసం నోరు కూడా మెదపకపోవడం శోచనీయం అని విమర్శించారు, ఇది కావాలనే కొందరు కుట్రపన్ని అంబేద్కర్ కీర్తిని, వాసిని దిగజార్చడానికే పన్నాగం పన్ను తున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు గాజుల శ్రీనివాసులు పోలంనేని చంద్రయ్య అంబారపు శ్రీనివాసులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

తపస్ సంస్కృతిక విభాగ కన్వీనర్ ఎలిగేటి రాజేంద్రప్రసాద్ కు సన్మానం



రాయికల్ మండలం సెప్టెంబర్,12(రిపబ్లిక్ న్యూస్)

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక వర్గ సమావేశంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ ఎలిగేటి రాజేంద్రప్రసాద్ ని వారుసంఘానికి చేసిన సేవలను గుర్తించి నవంబర్ లోపదవి విరమణ పొందుతున్న సందర్భంలో..... రాష్ట్ర శాఖచే చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఎబిఆర్ యస్ యం సంఘటన మంత్రి మహేంద్ర కపూర్,ఆర్. యస్.యస్ ప్రాంత కార్యవాహ కాచం.రమేశ్,తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల.రాజశేఖర్, సంఘటనా మంత్రి హన్మంతరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.పెంటయ్య,బి.దేవయ్య,యస్ మల్హార్ రావు,సేవా విభాగం కో.కన్వీనర్ చెరుకు మహేశ్వర శర్మ,అందె శివప్రసాద్ ,జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు

వైసీపీకి సింగిల్ సీటు కూడా దక్కనివ్వం

స్థానిక ఎన్నికలపై టీడీపీ ఫోకస్ -ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సంచలన సవాల్







శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):

కదిరి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. సార్వత్రిక ఎన్నికల విజయంతో ఊపుమీదున్న టీడీపీ ... ఇప్పుడు గ్రామస్థాయి రాజకీయాలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో నిర్వహించిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశం వాడీవేడిగా సాగింది. సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు నియోజకవర్గ రాజకీయాల్లో ఒక్కసారిగా చర్చకు దారితీశాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి సింగిల్ సీటు కూడా దక్కనివ్వబోమంటూ ఎమ్మెల్యే చేసిన సవాల్ రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

అదే జోష్‌ను స్థానిక ఎన్నికల్లోనూ కొనసాగించాలి

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు టీడీపీకి అనుకూలంగా ఉందని, అదే జోష్‌ను స్థానిక ఎన్నికల్లోనూ కొనసాగించాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. గ్రామాలు, మండలాల వారీగా ఎన్నికలకు సిద్ధం కావాలని, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దీంతో కదిరిలో స్థానిక ఎన్నికల కంటే ముందే రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయనే చర్చ మొదలైంది.ఒక్క సీటు కూడా ఇవ్వం అంటూ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైసీపీ శ్రేణులకు రాజకీయ సవాల్‌గా మారాయి. కదిరి నియోజకవర్గంలో వైసీపీకి ఉన్న స్థానిక బలాన్ని దెబ్బతీయడంతో పాటు గ్రామస్థాయిలో టీడీపీ ఆధిపత్యాన్ని మరింత పెంచుకునే వ్యూహంతో అధికార పార్టీ ముందుకు సాగుతోందనే చర్చ జరుగుతోంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థాయిలో ఆధిపత్యం సాధించడమే లక్ష్యంగా టీడీపీ కసరత్తు ప్రారంభించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థుల ఎంపిక, స్థానిక సమీకరణాలు, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. దీంతో ఎన్నికల షెడ్యూల్ వెలువడకముందే కదిరి నియోజకవర్గంలో రాజకీయ పోటీ మొదలైనట్లయింది. మొత్తంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేసిన సంచలన సవాల్‌తో కదిరి రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేచింది. టీడీపీ దూకుడుకు వైసీపీ ఎలాంటి వ్యూహంతో ప్రతిస్పందిస్తుంది. స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రకటించిన లక్ష్యాన్ని టీడీపీ ఎంతవరకు సాధిస్తుంది అన్నది రానున్న రోజుల్లో ఆసక్తికరంగా మారనుంది.



ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక వేత్త గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో

3000వేల మట్టి వినాయకులను ప్రజలకు పంపిణీ

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజిద్దాం.

.టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్,గోళ్ళ రాజేష్,మార్కెట్ యార్డు చైర్మన్ గుంటు పల్లి హరిబాబు,తాతిరెడ్డి మనీష్..

పట్టణంలోని కల్పనా సెంటర్, టెక్కే మార్కెట్ యార్డ్ ల వద్ద ఘనంగా ఉచిత మట్టి గణపతుల పంపిణీ

నంద్యాల సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్) :
పట్టణంలోని స్థానిక కల్పన సెంటర్ మార్కెట్ యార్డ్ ల ప్రధాన కూడళ్లలో ఈరోజు నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త సామాజికవేత్త గొల్ల రాజేష్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షిస్తూ మరోవైపు భక్తి,శ్రద్ధలతో గణనాధుని పూజించుకుని తరించేలా వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్టించి పూజించాలనే ప్రధాన ఉద్దేశంతో మూడువేల మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు .
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు డైరెక్టర్ సీనియర్ న్యాయవాది పార్టీ రెడ్డి తులసి రెడ్డి తనయులు తాతి రెడ్డి మనీష్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో గోళ్ళ రాజేష్ తో పాటు ముఖ్య అతిథులు పాల్గొన్న ప్రముఖులు కేంద్ర రాష్ట్రాల పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో చేసినటువంటి విగ్రహాలకు బదులు మట్టి విగ్రహాలను ప్రతి ఒక్కరు పూజించాలని ప్రస్తుత పరిస్థితులలో వాతావరణం



అనుకూలించక వర్షాపాతం లేక సరైన రీతిలో చెరువులలో నీటి లభ్యత కొరతవల్ల సరైన విద్యుత్తు కూడా అందించేందుకు అంతరాయం ఏర్పడుతుందని పద్యంలో ప్రతి ఒక్కరు కూడా మట్టి విగ్రహాలను పూజిద్దాం
ఆ విగ్రహాలను ఇంట్లోనే నిమర్జనం చేసే విధంగా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, అనుపూరి ఈశ్వర్, నూర్ భాషా, మనీష్ రెడ్డి, గోవింద నాయుడు, మురళి, దీపక్ రెడ్డి, అశోక్, ఉప్పరి సురేష్, బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్తా, స్వామి నాయక్, రాజా, ప్రహ్లాద్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో




పట్టణ ప్రజలు పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించారు

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణేశ విగ్రహాలనే వినియోగించాలి

13న ఉచితంగా 3 వేల మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)
పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం (13-09-2026) ఉచితంగా 3,000 మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ భవనం సమీపంలోని రెవెన్యూ క్లినిక్ వద్ద ఆదివారం ఉదయం 9.00 గంటల నుంచి 10.30 గంటల వరకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి చేతుల మీదుగా ఉచిత మట్టి గణేశ విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను వినియోగించకుండా, పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించని సహజ మట్టితో తయారు చేసిన గణేశ విగ్రహాలను ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగం ద్వారా జలవనరులు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. “మట్టి వినాయకుడు – పర్యావరణానికి మేలు” అనే సందేశంతో పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలు, భక్తులతో పాటు జిల్లా అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచితంగా పంపిణీ చేసే మట్టి గణేశ విగ్రహాలను స్వీకరించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

93 కేసుల నిందితుడు అరెస్ట్

సాంకేతికతతో పట్టివేత



రిపబ్లిక్ న్యూస్ నంద్యాల క్రైమ్ సెప్టెంబర్ 12:



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 93 కేసులు నమోదైన అంతరాష్ట్ర దొంగను నంద్యాల మూడో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం వెస్ట్ కోడిపల్లికి చెందిన తిమ్మసముద్రం శివ అలియాస్ నందు అలియాస్ వంశీ (38)ను నంద్యాల రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు.మహానంది కాలనీ రైల్వే క్వార్టర్స్‌లో ఆగస్టు 20న తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చోరీ అనంతరం గుంటూరు వెళ్లిన నిందితుడు, తాను వదిలివెళ్లిన స్కూటీని తీసుకెళ్లేందుకు నంద్యాలకు తిరిగి వచ్చినట్లు గుర్తించిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో అతడిని పట్టుకున్నారు.నిందితుడి నుంచి ఐఫోన్ పదకొండు, టామీ హిల్‌ఫిగర్ చేతి గడియారం, టీవీఎస్ పెప్ స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.67 వేలుగా పోలీసులు తెలిపారు.విచారణలో నిందితుడిపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 93 కేసులు ఉన్నట్లు వెల్లడైంది. నంద్యాల, కర్నూలు, ఎమ్మిగనూరు, హైదరాబాద్, రాచకొండ, నల్గొండ, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో అతనిపై కేసులు నమోదైనట్లు గుర్తించారు.జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు, నంద్యాల ఉపవిభాగ సహాయ పోలీసు అధికారి సుస్మిత పర్యవేక్షణలో, మూడో పట్టణ సీఐ ఏ. వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం నిందితుడిని అరెస్టు చేసింది. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ, సహాయ పోలీసు అధికారి అభినందించారు.

నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన ఆరవ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్

టోర్నమెంట్ ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ.

. టోర్నమెంట్ వేదిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్

. 22 జిల్లాల నుండి పాల్గొన్న 300 మంది చదరంగం క్రీడాకారులు

6,8,10,12,14,16 లోపు వయసు ఆరు విభాగాలలో ఓపెన్ మరియు బాలికలకు పోటీల నిర్వహణ

. బహుమతుల కోసం లయన్స్ క్లబ్ యూత్ బ్యాచ్ పదివేల విరాళం



నంద్యాల సెప్టెంబర్ 12(రిపబ్లిక్ న్యూస్) :
ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నంద్యాల చెస్ సంఘం నిర్వహణలో శనివారం స్థానిక టేక్కే ప్రాంతంలో ఉన్న నెరవాటే ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో ఆరవ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.
నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాల చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాలలో తరచూ చెస్ టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని, నంద్యాలలో ప్రతి ఏటా రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు నిర్వహించడం నంద్యాలకు గర్వ కారణం అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.
డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు మొబైల్ స్క్రీన్ టైం తగ్గించి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద ఎక్కువ ఆధారపడకుండా, వారి మెదళ్లకు పదును పెడుతూ వారి లోని సృజనాత్మక శక్తులను ప్రోత్సహించాలన్నారు. బాలల మేధాశక్తిని చెస్ క్రీడ పెంపొందింప చేస్తుందని అన్నారు.
నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాల డైరెక్టర్ నెరవాటి ఆనంద్ గుప్తా కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్ మాట్లాడుతూ చదరంగం క్రీడ విద్యార్థులలో ఏకాగ్రతను ఇనుముడింప చేస్తుందని , చెస్ క్రీడల నిర్వహణకు తమ పాఠశాల ఎప్పుడు సహకారం అందజేస్తుందని అన్నారు.
నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్, లయన్స్ జిల్లా పిఆర్ఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ యువజన బ్యాచ్ తరపున ఈ టోర్నమెంట్ లో బహుమతుల కోసం పదివేల రూపాయలు విరాళం అందజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా చెస్ టోర్నమెంట్ల నిర్వహణకు లయన్స్ క్లబ్ సహకారాన్ని కొనసాగిస్తామన్నారు. నంద్యాల జిల్లా సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 22 జిల్లాల నుండి 250 మంది చదరంగం క్రీడాకారులు ఈ ఆరవ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ లో పాల్గొంటున్నారని, 6,8,10,12,14,16 లోపు వయసు ఆరు విభాగాలలో ఓపెన్ మరియు బాలికల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇక్కడ విజేతలుగా నిలిచిన వారు జాతీయస్థాయిలో జరిగే చెస్ పోటీలలో రాష్ట్ర జట్టు లో పాల్గొంటారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి రామసుబ్బారెడ్డి, చీఫ్ ఆర్బిటర్ మల్లికార్జున రావు,నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ నెరవాటి ఆనంద్ గుప్తా, కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్, లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు సందీప్, కార్యదర్శి మేడా చంద్రశేఖర్, జిల్లా పి ఆర్ ఓ సుధాకర్ రెడ్డి, చెస్ నంద్యాల సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి,కోశాధికారి శ్రీనివ్, టోర్నమెంట్ ఆర్బిటర్లు కిరణ్, స్పందన,నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు వాసు,జగన్, కిరణ్ లాల్, చెస్ శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు అరుణ్, మాలిక్ ,నరసింహ, వెంకట్,క్రీడాకారుల తల్లిదండ్రులు,వివిధ జిల్లాల సంఘాల కార్యదర్శులు, పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.!

..మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

..బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ బైరెడ్డి శబరితో కలిసి ఆధునిక వైద్య పరికరాలను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

బనగానపల్లె సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):
బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రూ.1.25 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లాబొరేటరీ (ఐపీహెచ్ఎల్)తో పాటు, అదానీ ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులు రూ.1.57 కోట్లతో సమకూర్చిన ఆధునిక వైద్య పరికరాలను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరితో కలిసి రోడ్లు & భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు.
అనంతరం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు వైద్య



పరీక్షలు, చికిత్సల కోసం జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐపీహెచ్ఎల్ అందుబాటులోకి రావడంతో వివిధ రకాల వైద్య పరీక్షలను మరింత సమర్థవంతంగా నిర్వహించే అవకాశం కలుగుతుందని, అత్యాధునిక వైద్య పరికరాల వినియోగంతో రోగులకు వైద్య పరీక్షలు, చికిత్స మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందించాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.
బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చేందుకు అదానీ ఫౌండేషన్ చైర్మన్‌కు రూ.3 కోట్ల సీఎస్ఆర్ నిధులు



మంజూరు చేయాలని తాను రాసిన లేఖకు స్పందిస్తూ మొదటి విడతగా రూ.1.57 కోట్ల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను అందించారని తెలిపారు.ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్య పరికరాల ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య పరీక్షలు, మెరుగైన చికిత్స అందించే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతను పెంచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు.
మా విజ్ఞప్తికి వెంటనే స్పందించి సి ఎస్ ఆర్ నిధులు మంజూరు చేసి, విలువైన వైద్య పరికరాలను అందించిన అదానీ గ్రూప్ ఫౌండేషన్ చైర్మన్‌కు, సంస్థ ప్రతినిధులకు వైద్యులు, బనగానపల్లె నియోజకవర్గ ప్రజల తరఫున మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో అంకితభావంతో పనిచేసే వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉమాదేవి, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com